క్లుప్తంగా

ఎండీయూ ఆపరేటర్లకు న్యాయం చేయాలి



ఎండీయూ ఆపరేటర్లతో కలిసి ఉప తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

ఇచ్ఛాపురం టౌన్: ఇంటింటికీ నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎండీయూ ఆపరేటర్లను ప్రభుత్వం ఆదుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. ఈ మేరకు కవిటి మండలానికి చెందిన ఎండీయూ ఆపరేటర్లతో కలిసి ఉప తహసీల్దార్ శ్రీహరి, సీఎస్‌డీటీ సంతోష్‌లకు వినతిపత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వారిని విధుల నుంచి తొలగించడంతో ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. ప్రభుత్వం పునరాలోచించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఎండీయూ సంఘ అధ్యక్షుడు ఎం.దేవరాజు, కృష్ణారావు, సంతోష్ కుమార్, పి.జగదీష్, అశోక్, లోకనాథంపాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్

మందస: వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందజేయాలని తహసీల్దార్ మిస్కా శ్రీకాంత్ డీలర్లను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 65 పైబడిన వృద్ధులు, దివ్యాంగుల జాబితాను డిపోల వారిగా డౌన్‌లోడ్ చేసుకుని సమాచారాన్ని వారికి తెలియజేయాలన్నారు. ఎవరూ డిపోల వద్దకు రావద్దని, తామే ఇంటి వద్దకు వచ్చి ఇస్తామనే విషయాన్ని వారికి తెలియజేయాలని కోరారు.

ఉపాధ్యాయులకు యోగాలో శిక్షణ

ఇచ్ఛాపురం: విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు యోగా శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ శిక్షణ తరగతులు నిర్వహించారు. రెండు రోజులు నిర్వహించే తరగతులను మండల విద్యాశాఖాధికారి-2 విశ్వనాథం పర్యవేక్షించారు. ప్రతీ పాఠశాల నుంచి వ్యాయామ ఉపాధ్యాయుడుతో పాటు మరో ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగాంధ్రప్రదేశ్ నియోజకవర్గ రిసోర్స్‌పర్సన్ కె.పద్మనాభంరెడ్డి ఉన్నారు.

కళాకారులను గుర్తించాలి



బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాకారులు

సోంపేట: ప్రభుత్వాలు కళాకారులను గుర్తించడంతో కళలను ప్రోత్సాహిచాలని పలువురు కళాకారులు అన్నారు. బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలను బుధవారం సోంపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాకారులు దేవేంద్ర పండా, రఘునాథ్ పాఢి, గేదెల తిరుపతిరావు, మద్దిలి హేమసుందరం, జిణగ జయరాం, ఎస్.కుమార్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత మందస కేబీ లెవెన్స్



ట్రోఫీతో మందస కేబీ లెవెన్స్ జట్టు

మందస: బెరిబడియా గ్రామంలో స్థానిక యువత ఆధ్వర్యంలో 20 రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నీ బుధవారంతో ముగిసింది. ఫైనల్‌లో మందస కేబీ లెవెన్స్, బొందికారి జట్లు తలపడగా.. కేబీ లెవెన్స్ నిర్ణీత 15 ఓవర్లకు 195 పరుగులు చేయగా బొందికారి జట్టు 14 ఓవర్లలో 130 పరుగులకు ఆలవుట్ అయింది. విజేతగా నిలిచిన కేబీ లెవెన్స్ జట్టుకు ట్రోఫీతోపాటు పది వేల రూపాయల నగదు బహుమతిని నిర్వాహకులు అందజేశారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

మందస: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మందసలోని గ్రంథాలయంలో విద్యార్థులకు స్వర్ణాంధ్ర అనే అంశంపై వ్యాచరచన, చిత్రలేఖనం పోటీలను బుధవారం నిర్వహించారు. జయరాం మాస్టార్ పర్యవేక్షించారు. గ్రంథాలయధికారి జె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

మొక్కలు నాటివేత

మందస: సోండిపూడిలోని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గోవిందపురం సమీపంలోని శ్మశానవాటికలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. కుల నిర్మూళన పోరాట సమితి రాష్ట్ర బాధ్యుడు మిస్కా కృష్ణయ్య, బోనెల నాగేశ్వరరావు, సోండిపూడి యువత పాల్గొన్నారు.

వాల్‌టైల్స్ వితరణ

కంచిలి: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంగణంలో నిర్మించిన శ్రీరామ మందిరానికి వాల్‌టైల్స్‌ను స్థానిక ఎస్‌వీఆర్ సూపర్‌మార్కెట్ వారు వితరణగా ఇచ్చారు. ఈ విషయాన్ని మందిరం నిర్వాహకుడు ఎల్.సూర్యనారాయణ బుధవారం తెలిపారు.



టెక్కలి: ఆర్డీవో కార్యాలయం పరిపాలనాధికారి రషీద్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేస్తున్న తమ్మినేని, తిలక్, వాణి, భార్గవి, సరోజనమ్మ, వసంతరెడ్డి, శ్రీరామ్మూర్తి



ఇచ్ఛాపురం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



కాశీబుగ్గ: ఆర్డీఓ కార్యాలయంలో ఏవో ప్రకాశరావుకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు తదితరులు

కూటమి సర్కార్‌పై జనాగ్రహం!

రాష్ట్రంలోని కూటమి సర్కార్ తీరుపై జనాగ్రహం పెల్లుబుకింది. పాలనా పగ్గాలు చేపట్టి ఏడాదైనప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై మండిపడ్డారు. సూపర్‌సిక్స్ పేరుతో మోసం చేసిన కూటమి సర్కార్‌కు తగినబుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు నెరవర్చకుండా కాలయాపన చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా.. ప్రజల తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బుధవారం చేపట్టిన 'వెనుపోటు దినం'నిరసన కార్యక్రమం విజయవంతమైంది. నియోజకవర్గ కేంద్రాలైన టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస పట్టణాల్లో జరిగిన కార్యక్రమాన్ని వేలాది మంది స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను వ్యక్తం చేశారు.



ఇచ్ఛాపురం పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల భారీ ర్యాలీ

కూటమి ప్రభుత్వ కోటను బద్ధలు కొట్టాలి



టెక్కలి: ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

- మోసపూరితమైన హామీలతో ప్రజలను మోసగించిన చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలి
- పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం

టెక్కలి:

మోసపూరిత హామీలతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం కోటలను బద్ధలు కొట్టాలని.. దీనికి 'వెన్నుపోటు దినం'నాంది పలకాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు చేసిన మోసాలను నిలదీస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు బుధవారం టెక్కలిలో నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వెన్నుపోటు దినం'నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఎండీయూ ఆపరేటర్లు మద్దతు పలికారు. టెక్కలి వైఎస్సార్ జంక్షన్ నుంచి అంబేడ్కర్ జంక్షన్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం టెక్కలి ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి రషీద్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ఒకవైపు వైఎస్సార్‌సీపీ



టెక్కలిలో నియోజకవర్గ ఇన్‌చార్జి తిలక్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం ర్యాలీ చేస్తున్న పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం తదితరులు

కార్యకర్తల దాడులు, తప్పుడు కేసులు పెడుతూ, మరోవైపు దళితులు, సామాన్య ప్రజలపై కక్షపూరితమైన చర్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా గతంలో వైఎస్సార్‌సీపీ పాలనలో అన్నివర్గాలకు ఇంటి వద్దకే అందుతున్న సంక్షేమ పథకాలకు నిలువునా పాతర వేశారని దుయ్యబట్టారు. తల్లికివందనం, ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి, రైతు భరోసా పథకాలను ఎందుకు అమలు చేయడంలో ప్రజలంతా కూటమి నాయకులను నిలదీయాలని కోరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయకుండా కూటమి నాయకులంతా అధికారాన్ని ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందజేసే వారిని.. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేకుండా పేద, సామాన్య వర్గాలను హింసిస్తున్నారని దుయ్యబట్టారు. టెక్కలి నియోజకవర్గంలో కింజరాపు కుటుంబం చేస్తున్న అక్రమ, అవినీతి, దౌర్జన్యాలకు అంతులేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మైనింగ్, లిక్కర్ మాఫియాలతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు సంపద సృష్టించడం మానేసి మంత్రి అచ్చెన్నాయుడు ఆయన సోదరుడు హరివరప్రసాద్, కుమారుడు సురేష్ తదితరులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మైనింగ్, లిక్కర్ మాఫియా చేస్తున్నారని దుయ్యబట్టారు. వ్యవసాయశాఖకు మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడు రైతు సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటి వరకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చుకోలేని పరిస్థితుల్లో ఉండడం దారుణమన్నారు. ప్రజలకు అండగా వైఎస్సార్‌సీపీ నిర్వహించిన 'వెన్నుపోటు దినం'నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయడం కూటమి ప్రభుత్వం కోటలు కూలిపోవడానికి నాందిగా మారిందన్నారు. టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకానికి మహిళలను యజమానులుగా చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ఈరోజు ఎక్కడ చూసినా మహిళలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కళింగ సామాజిక వర్గం రాష్ట్ర అధ్యక్షుడు దుంపల లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యులు పేరాడ భార్గవి, పాల వసంత్‌రెడ్డి, దుబ్బ వెంకట్రావు, ఎంపీపీలు ఆట్ల సరోజనమ్మ, నడుపూరు శ్రీరామ్మూర్తి, పార్టీ మండల అధ్యక్షులు హెచ్.వెంకటేశ్వరరావు, ఎస్.హేమసుందర్‌రాజు, టి.ఫాల్గుణరావు, బి.మోహన్‌రెడ్డి, నాయకులు ఎస్.సత్యం, కె.గోవింద్, టి.కిరణ్, జి.గురునాథ్‌యాదవ్, ఎస్.ఉషారాణి, జి.సుజాత, పి.హేమలత, చిన్ని జోగారావు, రాములమ్మ, కళ్యాణితో పాటు నియోజకవర్గంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వెన్నుపోటు బాబుకు వెన్నతో పెట్టిన విద్య

- వైఎస్సార్‌సీపీ జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు రవిబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

ఇచ్ఛాపురం టౌన్/ఇచ్ఛాపురం/ఇచ్ఛాపురం రూరల్: ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడవడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అని వైఎస్సార్‌సీపీ జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు కుంభా రవిబాబు, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సమన్వయకర్త విజయ ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమాన్ని ఇచ్ఛాపురంలో బుధవారం నిర్వహించారు. కవిటి, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు చేసుకుంటూ తరలివచ్చారు. పట్టణంలోని దాసన్నపేట నుంచి మెయిన్ రోడ్డు గుండా ర్యాలీ చేశారు. బస్టాండ్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ.. నాడు ఎన్టీ రామారావుకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పదవిని లాగేసుకున్నారని.. నేడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ. మూడు వేలు పింఛన్, కోటీ 20 లక్షల మంది రైతులకు రూ. 20 వేలు చొప్పున్న రైతుభరోసా, చదువుకునే ప్రతీ విద్యార్థికి 15 వేల రూపాయల చొప్పున ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటికూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు ఆ విషయాన్ని పక్కడపెట్టేసి ఇప్పటివరకు లక్షా నలభై వేల



నిరసనలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, రవిబాబు తదితరులు



ఇచ్ఛాపురంలో మాట్లాడుతున్న పరిశీలకుడు కుంభా రవిబాబు



ఇచ్ఛాపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

కోట్ల రూపాయలు అప్పులు చేశారని ఎద్దేవా చేశారు. రాజకీయ మేధావిగా చెప్పుకుంటున్న ఆయన గత రెండు బడ్జెట్‌లలో సంపద సృష్టికి ఎటువంటి ప్రస్తావన లేకపోగా ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతున్నారన్నారు. సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు ఇవ్వలేకపోయారన్నారు. పోలవరం డ్యాం ఎత్తు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటన చేస్తే కూటమి ప్రభుత్వం దానికి వ్యతిరేకంగా కనీసం నిరసన కూడా తెలియజేయలేదన్నారు. ప్రజలకు మేలుజరిగేలా వైఎస్సార్‌సీపీ మరెన్నో ఉద్యమాలు, పోరాటం చేస్తోందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, ఎంపీపీలు బోర పుష్ప, నిమ్మన దాస్, పైల దేవదాసు, సీడాప్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు ఉప్పాడ నారాయణమ్మ, ఇప్పిలి లోలాక్షి, టి.యశోద, పార్టీ జిల్లా వైస్ చైర్మన్ ఆర్.చిట్టిబాబు, జిల్లా అధికార ప్రతినిధి పి.నేతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, కవిటి మండల అధ్యక్షులు కె.ప్రకాష్, భాస్కరరావు, మృత్యుంజయ, పి.రాజశేఖర్, కౌన్సిలర్లు జగన్, ప్రేమ్‌కుమార్, తేజేశ్వరరావు, డిల్లి, పిలక సంతు, చాట్ల తులసీదాస్, కాళ్ల సత్యం, నర్తు శివాజీ, కారింగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, నూకయ్యరెడ్డి, పి.అన్వేష్, సనపల కృష్ణారావు, నీలయ్య, రాంజీ పాల్గొన్నారు.

అటు లోకేష్ జీఎస్టీ.. ఇటు అల్లుడు టాక్స్..!

- రాష్ట్రంలో, పలాస నియోజకవర్గంలో విచిత్ర పరిస్థితి
- 'వెన్నుపోటు దినం'లో మాజీ మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికీ సూపర్‌సిక్స్ హామీ అమలు చేయకుండా ప్రజల వెన్ను విరిచిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విమర్శించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీని బుధవారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలు, యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు.. ఇలా అన్నివర్గాల వారికి తీవ్రమైన అన్యాయం చేశారని మండిపడ్డారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక, ఎవరైన సూపర్‌సిక్స్‌పై ప్రశ్నించినా వారిపై కేసులు పెడుతూ భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మంత్రి లోకేష్ జీఎస్టీ రహస్యంగా వసూళ్లు అవుతుండగా.. పలాస నియోజకవర్గంలో అల్లుడు టాక్స్ వసూలు అవుతోందని వ్యాఖ్యానించారు. పలాసలో మట్టి, కంకర తవ్వకాలు, ఇసుక అమ్మకాలకు ట్రాక్టర్,



కాశీబుగ్గ: మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

లారీ, టిప్పర్ వినియోగిస్తున్నవారు ఒక్కో వాహనానికి వంద రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మద్యం బాటిల్‌పై పది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని..దీనిపై ప్రశ్నించే వ్యక్తులపై పోలీసులు తిరిగి స్టేషన్‌కు తరలించి వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. రేషన్ వాహనాలను సర్కార్ నిలిపి వేయడంతో మహిళలు బండబూతులు తిడుతున్నారన్నారు. అన్నిరకాల సేవలు కుదించి ప్రజలకు ఇబ్బందులకు గురిచేయడం దారుణమన్నారు. పలాస నియోజకవర్గంలో అన్నీ దందాలే జరుగుతున్నాయని.. సెటిల్‌మెంట్‌లు, అక్రమ వసూళ్లతో రౌడీ రాజ్యమేలుతుందని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగపండు ఉష, ఎంపీపీ డొక్కరి దానయ్య, వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, నాయకులు శిష్టు గోపి, ఉంగ సాయికృష్ణ, బత్తిని హేమేశ్వరరావు, పైల వెంకటరావు, బమ్మిడి దుర్యోధనరావు, అంబటి ఆనందరావు, దున్న సత్యం, మల్లా సురేష్, గుజ్జు జోగారావు, దువ్వాడ మధు, బమ్మిడి సంతోష్‌కుమార్, మచ్చ రత్నాలు, బత్తిని లక్ష్మణరావు, పి.వి.సతీష్ పాల్గొన్నారు.

తరలివచ్చిన జనం

మాజీ మంత్రి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన 'వెన్నుపోటు దినం'నిరసన కార్యక్రమానికి మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాలతో పాటు పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి వంగపండు ఉషాతో కలిసి మాజీ మంత్రి అప్పలరాజు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా కేటీరోడ్డు మీదుగా ప్లకార్డులు, ఫ్లెక్సీలు పట్టుకుని పాదయాత్రగా పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు చేరుకున్నారు, చంద్రబాబు ఇస్తామన్న పథకాలపై నినాదాలు చేస్తుండగా కాశీబుగ్గ పోలీసులు అడ్డుకోవడంతో ర్యాలీ విరమించుకుని పలాస ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఏవో ప్రకాశరావుకు వినతిపత్రం అందజేశారు.



కాశీబుగ్గ: నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు

కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం టౌన్: రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో కూటమి పాలన సాగుతోందని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన నేపథ్యంలో.. ప్రజల తరపున వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం పట్టణంలో బుధవారం నిర్వహించిన 'వెన్నుపోటు దినం'నిరసన కార్యక్రమం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ భయాందోళనకు గురిచేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, కులవృత్తుల వారిని మోసం చేశారని ఆరోపించారు.



మీడియాతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

ఎండను లెక్కచేయకుండా..

ఇచ్ఛాపురంలో నిర్వహించిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎండను సైతం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజాగ్రహాన్ని చవిచూడక తప్పదు

కవిటి: గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమ పాలన మజాను ఆస్వాదించిన పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం దాన్ని విస్మరించి వెన్నుపోటు పొడిచిందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఇచ్ఛాపురంలో బుధవారం జరిగిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి లండారిపుట్టుగ పంచాయతీ నుంచి బైక్‌ర్యాలీగా పార్టీ శ్రేణులు వెళ్లిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదప్రజానీకానికి సంక్షేమ పథకాల అమలు చేయకపోవడం, అభివృద్ధిని సైతం నీరుగార్చిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేరోజు దగ్గరపడిందని అన్నారు.



బైక్‌ర్యాలీలో ఎమ్మెల్సీ రామారావు, పార్టీ శ్రేణులు